## 21. Chapter 7 - Slokam 14

daivi: hye:sha: gunamayi:
mama ma:ya: durathyaya: |
ma:me:va ye: prapadyanthe:
ma:ya: me:tha:m tharanthi the: ||

దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా |
మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే ||

తా: సత్వరజస్తమోగుణ ప్రచురమైన యీ ప్రకృతిని భగవానుడు లీలాప్రియుడు గాన తన యాట నాడుటకై యేర్పరిచియున్నాడు. కావున, ఇది యాతని యధీనమైయ్యే యుండును. అందువలననే ఏ లోకములో నున్న ఏ ప్రాణిగాని దీనిబారినుండి తప్పించుకొనజాలదు. ఇట్టి ప్రకృతిచే భ్రమింపజేయబడిన లోకము అట్టి మహిమశాలియగు భగవంతుని యెఱుంగజాలకున్నది. భగవంతునే ఉపాయముగా నమ్మియుండు పుణ్యాత్ములు యీ మాయనవలీలగా దాటగలరు. అట్టివారే భగవంతునుపాసింతురు.

This divine energy of Mine, consisting of the three modes of material nature, is difficult to overcome. But those who have surrendered unto Me alone can easily cross beyond it.

**The Dew of Essence** విశేషార్థము

**God alone can completely unveil the mystery of this enigmatic nature.**

మాయదారి ప్రకృతి ముడిని మాధవుడొక్కడే విప్పగలడు.